

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



ఆదివారం 20-09-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 158 రూ॥ 6.00


# నాడు పునాదుల నిర్మాణం.... నేడు సంక్షేమానికి ప్రాధాన్యం




- నాడు రెవెన్యూ మిగులు...నేడు ఆర్థిక సవాళ్లు
- వ్యవస్థాగత రక్షణ వలయాలకు టీఆర్ఎస్ పునాదులు
- రవాణా, మూసీ అభివృద్ధి, మెట్రో విస్తరణపై కాంగ్రెస్ దృష్టి
- టీఆర్ఎస్ హయాంలో సామాజిక భద్రత అమలు
- డైరెక్ట్ బెనిఫిట్ మోడల్ అనుసరిస్తున్న కాంగ్రెస్
- టీఎస్ ఐపాస్‌తో టీఆర్ఎస్ విప్లవాత్మక మార్పు
- గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సదస్సుల ద్వారా కాంగ్రెస్ పెట్టుబడులకు యత్నాలు
- ఐటీ విస్తరణకు టీఆర్ఎస్ కృషి
- కృత్రిమ మేధపై కాంగ్రెస్ దృష్టి
- స్టార్టప్ హబ్ గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దిన టీఆర్ఎస్
- స్కిల్ యూనివర్సిటీ స్థాపన దిశగా కాంగ్రెస్?
- తొలి ముప్పై నెలల్లో నాటి టీఆర్ఎస్.. నేటి కాంగ్రెస్ పాలనా ప్రస్థానం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ పొలిటికల్ లాండ్‌స్కేప్‌లో దశాబ్ద కాలపు ప్రస్థానం ఒక మైలురాయిగా నిలిచింది. స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన తర్వాత పదేళ్ల పాటు సాగిన భారత రాష్ట్ర సమితి (తొలి టీఆర్ఎస్) పాలన ఒక ఎత్తయితే, ప్రజా తీర్పుతో అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తి చేసుకున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఎత్తు. అయితే రెండు ప్రభుత్వాలూ వేర్వేరు ఆర్థిక పరిస్థితులు, భిన్నమైన ప్రజా ప్రాధాన్యతల మధ్య బాధ్యతలు స్వీకరించాయి. కొత్త రాష్ట్రానికి దిశా నిర్దేశం చేస్తూ, వ్యవస్థల పునర్నిర్మాణంపై దృష్టి పెట్టిన నాటి టీఆర్ఎస్ తొలి రెండున్నరేళ్ల ప్రయాణానికి (2014-2016)సంక్షేమమే ప్రధాన ఎజెండాగా, ప్రత్యక్ష నగదు బదిలీ-సామాజిక భద్రతలకు పెద్దపీట వేస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వ హయ్యానికి (2024-2026) మధ్య స్పష్టమైన వ్యూహాత్మక వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి.నాడు శూన్య అప్పులతో, హైదరాబాద్ ఐటీ ఆదాయం తెచ్చిన రెవెన్యూ మిగులుతో సరికొత్త పారిశ్రామిక, సాగునీటి మౌలిక వసతులకు టీఆర్ఎస్ అడుగులు వేసింది. నేడు సుమారు ఆరు లక్షల కోట్ల వారసత్వ రుణాల భారం, వడ్డీల చెల్లింపుల వంటి కఠినమైన ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ.. 'ఆరు గ్యారంటీల' అగ్రెసివ్ అమలే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది.పాలనా పగ్గాలు చేపట్టిన మొదటి 30 నెలల్లోనే రెండు ప్రభుత్వాలూ ఐటీ, పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగాల భర్తీ మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను ప్రభావితం చేసిన తీరుపై ప్రత్యేక పరిశీల నాత్మక కథనం. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏర్పడిన టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రాష్ట్రానికి పునాదులు వేయడం, భారీ మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టగా.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యక్ష సంక్షేమం, గ్యారంటీల అమలుకు పెద్దపీట వేయడం గమనార్హం.

## సంక్షేమ పథకాలు

ఉమ్మడి రాష్ట్రంలోని ఆసరా పింఛన్లను రూ.200 నుండి రూ.1,000 కు పెంచడం, కల్యాణ ల క్ష్మి/షాదీ ముబారక్ ( రూ.51,000) వంటి వ్యవస్థాగత రక్షణ వలయాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం పునాదులు వేసింది. రూ.17,000 కోట్ల పంట రుణాల మాఫీని నాలుగు విడతల్లో చేపట్టారు. సాగు భూమిని విస్తరించడానికి ప్రాథమిక సర్వేలు, భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టారు.మిషన్ కాకతీయ (46,000 చెరువుల పునరుద్ధరణ), మిషన్ భగీరథ (ఇంటింటికీ తాగునీరు) వంటి వికేంద్రీకఅత ప్రాజెక్టులు మరియు కాళేశ్వరం రీ-డిజైనింగ్‌కు అడుగులు పడ్డాయి. రూ.లక్ష కోట్లతో (2014-15) ప్రారంభమై రూ.1.30 లక్షల కోట్లకు (2016-17) చేరింది. హైదరాబాద్ ఐటీ రాబడితో రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ప్రయాణం సాగింది.

ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అగ్రెసివ్ అమలు. మహాలక్ష్మి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం), గఅహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఒకే విడతలో అత్యంత వేగంగా రూ.2 లక్షలరుణమాఫీ అమలు. రైతుబంధు స్థానంలో రైతు భరోసా మార్పులు, సన్నబియ్యానికి రూ.500 బోనస్ ప్రకటించింది. మెగా ఇరిగేషన్ ప్రాజెక్టుల కంటే పట్టణ రవాణా,మూసీ పునరుజ్జీవనం,హైదరాబాద్ మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు మరియు టెంపుల్ కారిడార్లకు ప్రాధాన్యం ఇచ్చింది. బడ్జెట్ పరిమాణం రికార్డు స్థాయిలో రూ.3.24 లక్షల కోట్లకు (2026-27) చేరింది. పాత అప్పుల భారం (సుమారు రూ.6 లక్షల కోట్లు) ఉన్నప్పటికీ ఆర్థిక క్రమశిక్షణతో మేనేజ్ చేస్తున్నారు.

కొత్త రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పేదరిక నిర్మూలనకు 'ఆసరా' వంటి పథకాలతో సామాజిక భద్రత కల్పించారు. అప్పట్లో ఇవి విప్లవాత్మక మార్పులు తెచ్చాయి. (గమనిక: అప్పటికి రైతుబంధు, దళితబంధు వంటి పథకాలు రాలేదు). మరి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకుఉచిత బస్సు, గృహజ్యోతి వంటి పథకాలతో ప్రజల రోజువారీ జీవన వ్యయాన్ని తగ్గించేలా 'డైరెక్ట్ బెనిఫిట్' మోడల్‌కు ప్రాధాన్యం ఇచ్చింది. బడ్జెట్‌లో సింహభాగం గ్యారంటీలకే కేటాయిస్తున్నారు. నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరణ గ్రామీణ ప్రాంతాల్లో భూగర్భ జలాలను పెంచింది. రేవంత్ ప్రభుత్వం నీటిపారుదల రంగానికి నిధులు కేటాయిస్తూనే.. హైదరాబాద్ గ్లోబల్ ఇమేజ్‌ను పెంచేందుకు మూసీ కారిడార్ క్లీనింగ్, మె ట్రో రెండో ఫేజ్ కనెక్టివిటీ, ఫార్మా విలేజ్‌ల ఏర్పాటు వంటి కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లపై ఫోకస్ పెట్టింది.

ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ఐటీ, సేవా రంగాల ద్వారా వచ్చే బలమైన ఆదాయం ప్లస్ పాయింట్‌గా మారింది. ప్రాథమికంగా అప్పుల భారం తక్కువగా ఉండటంతో బడ్జెట్ మేనేజ్‌మెంట్ సులువైంది. ఇక కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత గత పదేళ్లలో పెరిగిన సుమారు 6 లక్షల కోట్ల రుణాల వడ్డీలు, అసలు చెల్లింపుల సవాల్‌ను ఎదుర్కొంటోంది. కేం ద్ర నిధులు, గ్రాంట్ల సాధన (జూలా పథకాల ద్వారా రూ.25,000 కోట్లు లక్ష్యం) కోసం ప్రత్యేక వ్యూహాలు అమలు చేస్తూనే.. సంక్షేమాన్ని నడిపిస్తున్నారు.

## ఐటీ పరిశ్రమలు, ఉద్యోగాల భర్తీ

నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం టీఎస్.ఐపాస్ (15 రోజుల్లో సింగిల్ విండో పారిశ్రామిక అనుమతులు) చట్టాన్ని తెచ్చి విప్లవాత్మక మార్పు తీసుకువచ్చింది. అమెజాన్, గూగుల్ వంటి గ్లోబల్ సంస్థల డేటా సెంటర్లు, పెట్టుబడుల ఆకర్షణకు బలమైన పునాది పడింది. ఐటీ రంగ విస్తరణకు టీహబ్ (ఫేజ్ 1) ను ప్రారంభించి హైదరాబాద్‌ను స్టార్టప్ హబ్‌గా మార్చారు. హైటెక్ సిటీ దాటి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఇతర ప్రాంతాలకు ఐటీని విస్తరించే వ్యూహాలు మొదలయ్యాయి. కొత్త రాష్ట్రం అనగానే ఇన్వెస్టర్లలో ఉన్న అనుమానాలను పటాపంచలు చేయడానికి హైదరాబాద్ సేఫ్ సిటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ బాగుందనే నమ్మకాన్ని గ్లోబల్ కంపెనీల్లో కల్పించడంలో అప్పటి ప్రభుత్వం విజయవంతమైంది. టీఎస్.ఐపాస్ విధానం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. ఐటీ ఇండస్ట్రీకి ఇన్నోవేషన్ తోడు కావాలనే లక్ష్యంతో 'టాస్క్', టి-హబ్ వంటి సంస్థలను స్థాపించియువతకు ఉపాధి నైపుణ్యాలు పెంచడంపై దృష్టి సారించింది.ఉమ్మడి రాష్ట్ర సర్వీస్ కమిషన్ విభజన, కొత్త రూల్స్, జోనల్ వ్యవస్థపై కోర్టు వివాదాల వల్ల మొదటి రెండున్నరేళ్లలో నోటిఫికేషన్ల జారీకి, నియామకాలకు ఎక్కువ సమయం పట్టింది. వ్యవస్థల ఏర్పాటుకే ప్రాధాన్యం దక్కింది. తర్వాత సరికొత్తగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్‌సీ)ని పునర్వ్యవస్థీకరించారు. పోలీస్ శాఖలో భారీగా ఉద్యోగాల భర్తీ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ప్రారంభంలో నోటిఫికేషన్ల రూపకల్పన, సిలబస్ మార్పులపై దృష్టి పెట్టారు.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సులు, దావోస్ పర్యటనల ద్వారా రూ. వేల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు. ఫార్మా సిటీ స్థానంలో పర్యావరణ అనుకూల ఫార్మా విలేజ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) వెంబడి కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోంది. సాంకేతిక రంగంలో తదుపరి స్థాయిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. కేవలం సాఫ్ట్‌వేర్ రంగమే కాకుండా సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్ తయారీ రం గాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు.కేబినెట్ కొలువుదీరిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, గ్రూప్స్, పోలీస్ ఉద్యోగాల నియామక పత్రాల పంపిణీని వేగవంతం చేశారు. ఉ ద్యోగ క్యాలెండర్ ప్రకటన ద్వారా నియామకాల్లో వేగం పెంచే ప్రయత్నం జరుగుతోంది. గత పదేళ్లలో ఏర్పడిన ఐటీ ఇమేజ్‌ను కొనసాగిస్తూనే, పరిశ్రమలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలకు, ఆర్?ఆర్?ఆర్? కారిడార్లకు తరలించే వికేంద్రీకరణ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఫార్మా సిటీ భూసేకరణ వివాదాల నేపథ్యంలో ఎకో ఫ్రెండ్లీ ఫార్మా క్లస్టర్ల మోడల్‌ను తెరపైకి తెచ్చింది. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫ్యూచర్ టెక్నాలజీ అయినఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కి తెలంగాణను గ్లోబల్ క్యాపిటల్‌గా మార్చేందుకు ప్రపంచస్థాయి సంస్థలతో టై-అప్స్ చేసుకుంటోంది. దీనికి తోడు స్కిల్ యూనివర్సిటీ స్థాపన ద్వారా పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా మానవ వనరులను తీర్చిదిద్దుతోంది.నిరుద్యోగ సమస్యే ప్రధాన ఎజెండాగా అధికారంలోకి రావడంతో, గతంలో పెండింగ్‌లో ఉన్న నియామక ప్రక్రియలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంపై ఫోకస్ పెట్టింది. అయితే పేపర్ లీకేజీల వంటి పాత సవాళ్లను అధిగమిస్తూ సరికొత్త నమ్మకాన్ని నిరుద్యోగుల్లో కల్పించడం ఈ ప్రభుత్వానికి పెద్ద టాస్క్‌గా మారింది.

## టీఆర్ఎస్, కాంగ్రెస్‌ల బలాలు...బలహీనతలు

ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ నాయకుడిగా కేసీఆర్ పట్ల ప్రజల్లో ఉన్న అమితమైన నమ్మకం, ఒకే బల మైన కేంద్ర నాయకత్వం ఉండటం వల్ల నిర్ణయాలు వేగంగా సాగాయి.మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ఐటీ హబ్‌ల విస్తరణ, టీఎస్వం?ఐపాస్? వంటి భారీ ప్రాజెక్టులతో భవిష్యత్తు తె లంగాణకు బలమైన పునాది వేశారు.హైదరాబాద్ ఇమేజ్‌ను కాపాడటం, శాంతిభద్రతలను పటిష్టం చేయడం ద్వారా గ్లోబల్ ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచారు. ఇవన్నీ బలాలు కాగా, ఇక బలహీనతల విషయానికి వస్తే కొత్త రాష్ట్రంలో సర్వీస్ కమిషన్ ఏర్పాటు, జోనల్ సమస్యల వల్ల తొలి రెండున్నరేళ్లలో ఆశించిన స్థాయిలో ఉద్యోగాల భర్తీ జరగలేదు. ఇది నిరుద్యోగుల్లో అసంతఅప్తికి కారణమైంది.నిర్ణయాధికారాలన్నీ ప్రగతి భవన్ లేదా సీఎం కార్యాలయం చుట్టూనే తిరగడం, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కూడా స్వేచ్ఛ తక్కువగా ఉందనే విమర్శలు వచ్చాయి.తొలి హయాంలోనే ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడం ద్వారా 'ఫిరాయింపుల రాజకీయాలకు' తెరలేపారనే అపవాదు మూటగట్టుకున్నారు.

ఇక కాంగ్రెస్ బలాల విషయానికి వస్తే అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి గ్యారంటీలను వేగంగా అమలు చేసి క్షేత్రస్థాయిలో మైలేజ్ సాధించారు.పెండింగ్ ఉద్యోగాల భర్తీ, మెగా డీఎస్సీ, నియామక పత్రాల పంపిణీ ద్వారా నిరుద్యోగ వర్గాల్లో సానుకూల వాతావరణాన్ని సఅష్టించారు. ప్రజాభవన్ వేదికగా ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించడం, మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు సులువుగా అందుబాటులో ఉండటం ప్లస్ పాయింట్. రేవంత్? ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రధాన బలహీనతల విషయానికి వస్తే వారసత్వంగా వచ్చిన భారీ అప్పుల భారం, వడ్డీల చెల్లింపుల వల్ల సంక్షేమ పథకాలకు నిధులు సర్దడం కష్టంగా మారింది. దీనివల్ల కొన్ని వర్గాలకు (రైతు భరోసా వంటివి) నిధుల విడుదల ఆలస్యమవుతోంది.కాంగ్రెస్ సాంప్రదాయక బలహీనత అయిన నాయకుల మధ్య సమన్వయ లోపం, అంతర్గత ముఠా తగాదాలు ఇప్పటికీ ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నాయి.మూసీ పునరుజ్జీవనం, కొత్త ఇండస్ట్రియల్ కస్టర్లపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను సమర్ధవంతంగా తిప్పికొట్టడంలో, భూసేకరణ వివాదాలను పరిష్కరించడంలో కొంత తడ బాటు కనిపిస్తోంది.

పోల్చి చూస్తే.. నాటి టీఆర్ఎస్ ప్రభుత్వం 'రాష్ట్ర పునర్నిర్మాణం-భారీ ప్రాజెక్టులు' అనే వ్యూహంతో ముందుకు సాగితే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం 'వ్యక్తిగత ఆర్థిక ఉపశమనం-త్వరితగతిన సంక్షేమ ఫలాలు' అనే విధానాన్ని నమ్ముకుంది. టీఆర్ఎస్ కాలంలో సంక్షేమ ఫలాలు అందడానికి సమయం పట్టినా మౌలిక వసతులు వేగంగా పెరిగాయి. కాంగ్రెస్ హయాంలో గ్యారంటీల ద్వారా ప్రజలకు వెంటనే మేలు జరుగుతున్నా, పెరిగిన ఆర్థిక భారం భవిష్యత్తు అభివఅద్ధి ప్రాజెక్టులపై ఎలాంటి ప్రభావం చూపుతుందనేది ఇప్పుడు మిగిలిన సగం కాలంలో తేలనుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

ఆదివారం 20-09-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 158 రూ॥ 6.00






# Laying foundations then... prioritizing welfare now





## Mega projects versus the 'Six Guarantees'

- The drive for 'Missions' then... the push for jobs and welfare now
- Surplus funds then... financial challenges now









- TRS laid the groundwork for systemic social safety nets
- Congress focuses on the Revanth-led Musi development and Metro expansion
- Social security implemented during the TRS regime
- Congress adopts the Direct Benefit Transfer model
- TRS brought revolutionary change through TS-iPASS
- Congress seeks investments through Global Investment Summits
- TRS efforts expanded the IT sector
- Congress focuses on Artificial Intelligence
- TRS transformed Hyderabad into a startup hub
- Congress moves towards establishing a Skill University
- A comparison of the first thirty months of governance: TRS then vs. Congress now

**Hyderabad, NetiDhathri :**
A decade-long journey marks a significant milestone in Telangana's political landscape. The ten-year rule of the Bharat Rashtra Samithi (formerly TRS)—which began after the dream of a separate state was realized—stands in contrast to the current Congress government, which assumed power through a public mandate and has now completed two and a half years in office. However, both governments took charge amidst distinct economic conditions and differing public priorities. Clear strategic differences are evident between the initial two-and-a-half-year journey of the TRS (2014–2016)—which focused on charting a course for the new state and rebuilding administrative systems—and the tenure of the current Congress government (2024–2026), which prioritizes welfare, placing significant emphasis on direct cash transfers and social security. Back then, the TRS initiated the development of new industrial and irrigation infrastructure, aided by a lack of debt and a revenue surplus generated by Hyderabad's IT sector. Today, despite facing daunting economic challenges—such as a legacy debt burden of approximately six lakh crore rupees and substantial interest payments—the Congress government is forging ahead with the aggressive implementation of its "Six Guarantees." This is a focused analytical review of how both governments influenced IT and industrial development, job recruitment, and the rural economy during their first 30 months in power. While the TRS government, formed after the creation of the separate state, focused on laying the foundations for the new state and developing massive infrastructure, the current Congress government has prioritized direct welfare measures and the implementation of its "guarantees."

**Welfare Schemes**
The TRS government laid the groundwork for systemic social safety nets, such as increasing 'Aasara' pensions from ¹ 200 to ¹ 1,000 and introducing schemes like Kalyana Lakshmi/Shaadi Mubarak (providing ¹ 51,000). A crop loan waiver worth ¹ 17,000 crore was executed in four phases. Initiatives were launched to expand cultivable land through preliminary surveys and the purification of land records. Steps were taken for decentralized projects like Mission Kakatiya (restoration of 46,000 tanks) and Mission Bhagiratha (providing drinking water to every household), as well as the redesigning of the Kaleshwaram project. The state's budget grew from ¹ 1.00 lakh crore (2014-15) to ¹ 1.30 lakh crore (2016-17), and it maintained its status as a revenue-surplus state, driven by IT revenue from Hyderabad.
In contrast, the Congress government has aggressively implemented its "six guarantees." Decisions were made to launch schemes such as Mahalakshmi (free bus travel for women) and Gruha Jyothi (200 units of free electricity), and to raise the coverage limit of the Rajiv Arogyasri health scheme to ¹ 10 lakh. Additionally, a ¹ 2 lakh loan waiver was implemented rapidly in a single phase. The 'Rythu Bandhu' scheme has been replaced by 'Rythu Bharosa' with modifications, and a ¹ 500 bonus for fine-variety rice has been announced. Priority has been shifted from mega irrigation projects to urban transport, the rejuvenation of the Musi River, the expansion of the Hyderabad Metro, the Regional Ring Road, and temple corridors. The budget size has reached a record ¹ 3.24 lakh crore (for 2026-27). Despite the burden of legacy debt (approximately ¹ 6 lakh crore), the finances are being managed with fiscal discipline.
In the newly formed state, the TRS government ensured social security for the poor through schemes like 'Aasara,' which brought about revolutionary changes at the time. (Note: Schemes like Rythu Bandhu and Dalit Bandhu had not yet been introduced then). Upon assuming power, the Congress government prioritized a 'Direct Benefit' model—implementing schemes like free bus travel for women and 'Gruha Jyothi'—to reduce the daily cost of living for the public. A major portion of the budget is being allocated to these guarantees. The erstwhile TRS government aimed to strengthen the rural economy by increasing water storage capacity; the restoration of tanks through 'Mission Kakatiya' helped boost groundwater levels in rural areas. While allocating funds to the irrigation sector, the Revanth government has also focused on initiatives to boost Hyderabad's global image—such as cleaning the Musi corridor, expanding Metro connectivity (Phase II), and establishing new industrial clusters like Pharma Villages.
Following the bifurcation of the erstwhile state, the robust revenue generated by Hyderabad's IT and service sectors emerged as a major advantage; the relatively low initial debt burden facilitated easier budget management. However, upon assuming power, the Congress government is now grappling with the challenge of servicing the interest and principal on the approximately ¹ 6 lakh crore debt accumulated over the past decade. The government is driving welfare programs while simultaneously implementing specific strategies to secure central funds and grants (targeting ¹ 25,000 crore through Centrally Sponsored Schemes).

**IT Industry and Job Recruitment**
The then TRS government brought about revolutionary change by introducing the TS-iPASS Act, which facilitated single-window industrial clearances within 15 days. A strong foundation was laid to attract investments and data centers from global giants like Amazon and Google. To expand the IT sector, T-Hub (Phase 1) was launched, transforming Hyderabad into a startup hub. Strategies were initiated to expand IT operations beyond HITEC City to other areas within the Greater Hyderabad region. The government succeeded in dispelling investors' apprehensions about the newly formed state and instilling confidence among global companies regarding Hyderabad's status as a safe city with excellent infrastructure. The TS-iPASS policy garnered nationwide acclaim. Aiming to integrate innovation with the IT industry, the government established organizations like TASK and T-Hub, focusing on enhancing employability skills among the youth. However, the issuance of recruitment notifications and the hiring process took considerable time during the first two and a half years due to the bifurcation of the joint state's service commission, the formulation of new rules, and legal disputes regarding the zonal system; priority was initially given to establishing these administrative systems. Subsequently, the Telangana State Public Service Commission (TSPSC) was restructured. A massive recruitment drive was launched for the police department, with initial efforts focused on drafting notifications and revising syllabi. The current Congress government is securing investment agreements worth thousands of crores through global investor summits and visits to Davos. It is prioritizing the establishment of eco-friendly pharma villages—replacing the earlier 'Pharma City' concept—and setting up new industrial clusters along the Regional Ring Road (RRR). Initiatives have been launched to establish an Artificial Intelligence (AI) City, marking the next phase of technological advancement. Special emphasis is being placed on the semiconductor and electronics manufacturing sectors, alongside the software industry. Immediately after assuming office, the government accelerated the recruitment of teachers via the 'Mega DSC' and expedited the distribution of appointment letters for Group services and police posts. Efforts are underway to fast-track recruitment through the announcement of a job calendar. While sustaining the IT image built over the past decade, the government is implementing a decentralization strategy to expand industries beyond Hyderabad into Tier-II cities and along the RRR corridors. Amidst controversies surrounding land acquisition for the Pharma City, it has introduced a model based on eco-friendly pharmacy clusters. Furthermore, the government is forging partnerships with global organizations to transform Telangana into a global capital for Artificial Intelligence (AI)—a key technology of the future—in tune with changing times. In addition to this, the establishment of a Skill University is helping to mold human resources to meet industry requirements. Having assumed power with the issue of unemployment as a key agenda, the government has focused on completing previously pending recruitment processes on a war footing. However, instilling renewed confidence among the unemployed while overcoming persistent challenges—such as paper leaks—has emerged as a major task for the government.

**Strengths and Weaknesses of TRS and Congress**
KCR's immense credibility among the public as the leader of the separate statehood movement, combined with a single, strong central leadership, facilitated rapid decision-making. Major initiatives—such as Mission Kakatiya, Mission Bhagiratha, the expansion of IT hubs, and schemes like TS-iPASS—laid a robust foundation for the future of Telangana. Confidence among global investors was boosted by safeguarding Hyderabad's image and strengthening law and order. While these were strengths, there were weaknesses too: the recruitment of personnel did not meet expectations during the first two and a half years due to delays in establishing the State Public Service Commission and issues regarding the zonal system, leading to dissatisfaction among the unemployed. Criticisms arose that decision-making authority was concentrated entirely within Pragathi Bhavan or the Chief Minister's Office, leaving ministers and MLAs with limited autonomy. Furthermore, the party faced accusations of ushering in "defection politics" by inducting MLAs from other parties during its first term. Regarding the Congress party's strengths, they gained significant ground at the grassroots level by swiftly implementing guarantees—such as free bus travel for women, the ¹ 10 lakh 'Aarogyasri' health coverage, and 200 units of free electricity—immediately after assuming power. They fostered a positive sentiment among the unemployed by filling pending job vacancies, conducting the 'Mega DSC' recruitment drive, and distributing appointment letters. Hosting 'Praja Vani' (public grievance) programs at 'Praja Bhavan' and ensuring ministers and MLAs remain easily accessible to the public have also been major plus points. As for the primary weaknesses facing the Revanth government, the massive debt burden inherited from the previous administration and the need to service interest payments have made it difficult to allocate funds for welfare schemes; consequently, fund releases for certain sectors (such as 'Rythu Bharosa') are being delayed. Furthermore, the Congress party's perennial weaknesses—namely, a lack of coordination among leaders and internal factional infighting—continue to tarnish the government's image. There also appears to be some faltering in effectively countering opposition criticism regarding the Musi River rejuvenation project and new industrial clusters, as well as in resolving land acquisition disputes.
In comparison, while the erstwhile TRS government moved forward with a strategy focused on "state reconstruction and massive infrastructure projects," the current Congress government has adopted an approach centered on "individual financial relief and the rapid delivery of welfare benefits." During the TRS tenure, although it took time for welfare benefits to reach the public, infrastructure development progressed rapidly. While the Congress regime's guarantees are delivering immediate benefits to the people, the impact of the resulting increased financial burden on future development projects remains to be seen during the remaining half of the term.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
22nd ANNIVERSARY
# నేటిధాత్రి®
తెలుగు వార్త పత్రిక

ఆదివారం 20-09-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 158 రూ॥ 6.00













మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# దానంతో మొదలు.. తర్వాత ఎవరు!

## కడియం మీద కూడా వేటు తప్పక పోవచ్చు?



- పార్టీ మారిన పది మందిలో వెనక్కు వచ్చింది ఒక్కరు.
- కాంగ్రెస్ లోకి వెళ్లిన పోచారం మళ్ళీ తిరుగుబాటు.
- నమ్మి కాంగ్రెస్ లో చేరి మోసపోయాను అన్నారు.
- అన్నం పెట్టిన కేసీఆర్ ను మర్చిపోనని చెప్పారు.
- మిగతా 8 మందిలో దానం మీద వేటు పడింది.
- దానం తర్వాత ఎవరు అనే ప్రశ్న మొదలైంది?
- సీఎం రేవంత్ రెడ్డి మీద నమ్మకం తో వెళ్లారు.
- వేటు పడే అవకాశం రాదనే విశ్వాసం తో గోడ దూకారు.
- ఉప ఎన్నిక ఎదుర్కొనే ధైర్యం లేక పార్టీ మారలేదన్నారు.
- కాంగ్రెస్ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు?
- స్పీకర్ తీర్పు తో బైట పడ్డామనుకున్నారు.
- హై కోర్టు తీర్పుతో పార్టీ మారిన వాళ్ళు ఉలిక్కి పడుతున్నారు.
- వేటు పడుతుందని కలలో కూడా ఊహించలేదు.
- వేటు పడుతుందినుకుంటే ఎప్పుడో రాజీనామా చేసే వారు.

## .ఇప్పుడు పదవి పోతే రాజకీయం కొలాప్స్ అని భయపడుతున్నారు.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ఎన్నికల్లో ఒక పార్టీ గుర్తు మీద పోటీ చేసి గెలిచి, మరో పార్టీకి రాజీనామా చేయకుండా మారడం నైతిక కాదు. రాజ్యాంగ పరంగా పదవి గండం తెచ్చుకున్నట్లే. అయినా సరే పార్టీ మారితే పరపతి పెరుగుతుంది. అధికారానికి దగ్గరగా వున్నట్లుంటుంది. ప్రభుత్వం నుంచి ఇబ్బందులు తప్పించుకోవచ్చు. వేదింపులు తప్పించుకోవచ్చు. నియోకజవర్గ అభివృద్ధి నిధులు తెచ్చుకోవచ్చు. ఇంకా అవసరమైతే మంత్రి పదవి కూడా తెచ్చుకోవచ్చు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో బిఆర్‌ఎస్( అప్పటి టిఆర్‌ఎస్) నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. ఏమైంది. ఏం కాలేదు. పదవి పోలేదు. కోర్టులు జోక్యం చేసుకోలేదు. ఆఖరున స్పీకర్ సస్పెండ్ చేస్తారు. అంతే అనుకున్నారు. అదీ కాక తెలంగాణ వచ్చిన తర్వాత 2014లో కాంగ్రెఎస్ నుంచి, తెలుగుదేశం, వైసిపినుంచి బిఆర్‌ఎస్‌లో ఎమ్మెల్యేలు చేరారు. ఏమైంది. ఆఖరుకు సస్పెండ్ అనే పదం కూడా లేకుండాపోయింది. 2018 ఎన్నికల తర్వాత కూడాకాంగ్రెస్, తెలుగుదేశం నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు బిఆర్‌ఎస్‌లో చేరారు. అప్పుడు కూడా ఏం జరిగింది లేదు. ఉప ఎన్నికలు వచ్చింది లేదు. ఎమ్మెల్యేలు సస్పెండ్ లేదు. పైగా మంత్రి పదవులు పొందిన వాళ్లున్నారు. రాజకీయ ప్రయోజనం పొందిన వాళ్లున్నారు. ఇప్పుడు తాము కూడా అదే దారిలో వెళ్తామని ఓ పది మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. సిఎం. రేవంత్‌రెడ్డి నిండు అసెంబ్లీలో ఉప ఎన్నికలు వచ్చేది లేదు. రాజీనామా చేయాల్సిన అవసరం రాదు. ఏదైనా వస్తే నేను చూసుకుంటా? అని పార్టీ మారిన ఎమ్మెల్యేలకు భరోసా ఇచ్చారు. అయితే ఎమ్మెల్యేలు నిజంగానే పార్టీ మారితే కోర్టు తీర్పులు వచ్చేవి కాదు. స్పీకర్ నిర్ణయానికి వ్యతిరేకంగా హైకోర్టు తీర్పు ఇచ్చేది కాదు. కాని ఖైరతాబాద్ నుంచి బిఆర్‌ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాని తాను పార్టీ మారలేదని బుకాయిస్తూ వచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో ఏకంగా కాంగ్రెస్ పార్టీ బిఫామ్ మీద సికింద్రాబాద్ ఎంపిగా పోటీ చేశారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా వుంటూ, పార్టీకి రాజీనామా చేయకుండా, ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేయకుండా కాంగ్రెస్ నుంచి పోటీ చేయడం అనేది ఎన్నికల నియామావళి సూత్రాలకు విరుద్ధం. ఎమ్మెల్యే పదవి పోవడం ఖాయం. నిజానికి అలా పోటీ చేస్తే స్పీకర్ వారి ఎన్నికను రద్దు చేయాలి. అనర్హులుగా ప్రకటించాలి. కాని కోర్టులు జోక్యం చేసుకునేదాకా చూడడం సరైంది కాదు. స్పీకర్ కూడా అలాంటి వారిని రక్షించే ప్రయత్నం చేస్తే కోర్టులు వేటు వేయాల్సిన అవసరం వస్తుంది. అలాగే దానం నాగేందర్ పదవి పోయింది. దానం నాగేందర్ సుప్రింకోర్టుకు వెళ్లనని చెప్పారు.

ఉప ఎన్నికకు రెడీ అంటున్నారు. కాని లోలోన ఏదో ఒక భయం ఆవహించకుండా వుండదు. ఎందుకంటే దానం నాగేందర్ 1994,1999 ఎన్నికల్లో ఆసిఫ్ నగర్ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 1994 ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభంజనం వుంది. ఎంతో మంది ఉద్దండులైన కాంగ్రెస్ నాయకులు ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. ఒక్క మాటలో చెప్పాలంటే అప్పట్లో మంత్రులుగా పనిచేసిన నాయకులు దాదాపు అందరూ ఓడిపోయారు. అలాంటి సమయంలో కాంగ్రెస్ ఉమ్మడి రాష్ట్రంలో గెలిచిన ఎమ్మెల్యేల సంఖ్య 26. అంటే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కనీసం ప్రతిపక్ష హెూదా కూడా రాలేదు. అలాంటి ఎన్నికల్లో ఆసిఫ్ నగర్ నియోజకవర్గం నుంచి దానం నాగేందర్ కాంగ్రెస్‌నుంచి గెలిచారు. తర్వాత 1999 ఎన్నికల్లోనూ రెండోసారి ఆయన ఆసిఫ్ నగర్ నుంచి పోటీ చేసి గెలిచారు. కాని ఆ రెండు ఎన్నికల్లోనూ తెలుగుదేశం అదికారంలోకి వచ్చింది. 2004 ఎన్నికల్లో దానం నాగేందర్‌కు రాజకీయ పరమైన కుట్రల్లో టిక్కెట్ దక్కలేదు. తీరా నామినేషన్ల గడువు ఒక్క రోజులో ముగిసిపోతుందనంగా టికెట్ రాదని తేల్చేశారు. దాంతో రాత్రికి రాత్రి అర్ధరాత్రి 12 గంటలకు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన దానం నాగేందర్ తెలుగుదేశం పార్టీలో చేరారు. బిఫామ్ తెచ్చుకున్నారు. ముచ్చటగా మూడోసారి ఆసిఫ్ నగర్ నుంచి తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి హాట్రిక్ సాదించారు. కాని ఆ సంతోషాన్ని నిలుపుకోలేకపోయారు.

ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తే ఖచ్చితంగా దానం నాగేందర్ మంత్రి అయ్యేవారు. కాని ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది. తెలుగుదేశం పార్టీ ఓడిపోయింది. దానం నాగేందర్‌కు ఆవేశమెక్కువ. ఆలోచన తక్కువ. అని ఆరోజుల నుంచే అంటూ వుండేవారు. అలా ఎమ్మెల్యేగా ఎన్నికనట్లు సర్టిఫికెట్ తీసుకున్నారు. ఒక్క రోజు రోజు కూడా ఆగంకుండానే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పదవీ ప్రమాణ స్వీకారంలో హాల్ చల్ చేశారు. కోరికోరి ఉప ఎన్నిక తెచ్చుకున్నారు. ఆరు నెలల్లో వచ్చిన ఉప ఎన్నికలో కాంగ్రెస్‌నుంచి పోటీ చేసిన దానం నాగేందర్ చిత్తు చిత్తుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి చేతిలో ఓడిపోయారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అవమానించిన దానం నాగేందర్‌ను గెలిపించొద్దని తెలుగుదేశం పార్టీ చేసిన ప్రచారాన్ని ప్రజలు విన్నారు. దానంను ఓడించారు. సరిగ్గా ఇప్పుడు మళ్లీ అదే పని చేశారు. అప్పుడు రాజీనామా చేసి ఓడిపోయారు. ఇప్పుడు సభ్యత్వం కోల్పోయారు. గతంలో ఆసిఫ్ నగర్ ప్రజలు ఇచ్చిన తీర్పునే ఖైరతాబాద్ ప్రజలు ఇస్తారని, దానం లాంటి వారికి గుణపాఠం చెబుతారని అనుకుంటున్నారు. ఇదిలా వుంటే దానం తర్వాత ఎవరు? వేటును ఎదుర్కొనేది ఎవరు? అనే ప్రశ్న సర్వత్రా వినిపిస్తోంది. ఎందుకంటే పార్టీ మారిన పది మందిలో ఈ ఇద్దరు నేరుగా పార్టీ మారిన రాజకీయాలను ఓన్ చేసుకున్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నుంచి బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన కడియం శ్రీహరి పదవి కూడా పోయేందుకు అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కోర్టునుంచి ఆయన తప్పించుకునే అవకాశం లేదని తెలుస్తోంది. కడియం శ్రీహరి తాను బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా వుంటూ తన కూతురుకు కాంగ్రెస్ ఎంపి టికెట్ తెచ్చుకున్నారు. ఆ ఎన్నికల్లో దగ్గరుండి గెలిపించుకున్నారు. ఇందులో ఏం తప్పుంది అని అనిపించొచ్చు. కాని నామినేషన్‌లో బలపర్చుతున్నట్లు బిఆర్‌ఎస్ మీద గెలిచిన కడియం ఎన్నికల సంఘం నామినేషన్ పత్రంలో సంతకం చేశారు. పైగా దగ్గరుండి ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కాంగ్రెస్ కండువా కప్పుకొని మరీ ప్రచారం సాగించారు. తన కూతురు కావ్యను గెలిపించుకున్నారు. ఇది ఎన్నికల సంఘం నియామవళికి విరుద్ధం. కడియం శ్రీహరితోపాటు బాన్సువాడ ఎమ్మెల్యే మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా బిఆర్‌ఎస్ పార్టీ నుంచి గెలిచారు. కాంగ్రెస్‌లోచేరారు. చేరిన సంగతి కూడా ఆయన ఒప్పుకున్నారు. బహిరంగంగానే చెప్పుకున్నారు. పైగా పార్టీ మారి తప్పు చేశానన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సలహా దారు పోస్టులో కొనసాగుతున్నారు. అందువల్ల ఆయనపై వేటు పడే అవకాశాలు వున్నాయి. వీళ్లంతా ఒకప్పుడు చంద్రబాబు వల్ల మేలు పొందిన వాళ్లు. ప్రత్యక్షంగా,పరోక్షంగా చంద్రబాబును మోసం చేసిన వాళ్లు? అందుకే దానం ఈ ముగ్గురిని ఎంచుకొని మరీ వాళ్ల రాజకీయానికి చెక్ పెట్టారని రాజకీయ వర్గాలలో గుస గుసలు వినిపిస్తున్నాయి. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైనా, గెలిచే అవకాశం వున్నా, కాంగ్రెస్‌పార్టీ టికెట్ ఇవ్వకున్నా చంద్రబాబు ఆదరించి టికెట్ ఇచ్చారు. అయినా దానం చంద్రబాబును మోసం చేశారు. ఇప్పుడు దానం మీద రివెంజ్ తీర్చుకునే అవకాశం వచ్చింది. చంద్రబాబు సూచన చేసినట్లుంది. సిఎం. రేవంత్‌రెడ్డి అమలు చేసినట్లు కనిపిస్తుంది. అందుకే మొదటి వికెట్ దానం అయ్యింది. పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ దాకా బిఆర్‌ఎస్‌లో వున్న కడియం శ్రీహరి కూడా ఎంతో నమ్మిన చంద్రబాబును మోసం చేసిన లిస్టులో వున్నారు. అందుకు రాత్రికి రాత్రే కడియంను కాంగ్రెస్‌లోకి రేవంత్‌తీసుకున్నారు. ఎంపి కావ్యకు టికెట్‌ఇచ్చినట్టే ఇచ్చిన కడియంను ఇరికించారు. దాంతో ఈ వయసులో నైతికత లేని రాజకీయ నాయకుడిగా కడియం పేరు దిగజారిపోయేలా చేసినట్లైంది. ఇక పోచారం శ్రీనివాస్‌రెడ్డిని కూడా చంద్రబాబు ఎంతో నమ్మేవారు. పదేళ్లపాటు మంత్రి పదవి ఇచ్చారు. కాని చంద్రబాబును వీడి శ్రీనివాస్‌రెడ్డి బిఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు కూడా చెక్ పెట్టాలనుకున్నారు. లోతుగా ఆలోచిస్తే ఈ ముగ్గురి విషయంలో సిఎం. రేవంత్‌రెడ్డి వ్యూహం కేసిఆర్ మీద కోపంతో చేసినట్లు లేదు. చంద్రబాబుకు చేసిన ద్రోహనికి ప్రతీకారం తీర్చుకున్నట్లు కనిపిస్తోంది. వారికి ప్రాదాన్యతనిచ్చినట్లే ఇచ్చి, ఎలాంటి అనుమానం రాకుండా సిఎం. రేవంత్ రాజకీయం నడిపినట్లు కనిపిస్తోంది!!



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



ఆదివారం 20-09-2026 పేజీలు : 08 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 158 రూ॥ 6.00

## మామునూరు విమానాశ్రయానికి రూ. 295 కోట్లు

- భూసేకరణ పూర్తి.. ఏఏఐకి భూమి అప్పగింత
- విమానాశ్రయ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు
- పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకానికి కొత్త ఊతం



వరంగల్, నేటిధాత్రి:

మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.295 కోట్లు కేటాయించినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అవసరమైన భూసేకరణ పూర్తి చేసి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు భూమిని అప్పగించినట్లు వెల్లడించారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే వరంగల్‌తో పాటు ఉమ్మడి వరంగల్ ప్రాంతంలో పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటకం, విద్య, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. మెరుగైన విమాన రాకపోకలతో ప్రాంతానికి పెట్టుబడులు ఆకర్షించవచ్చని పేర్కొన్నారు. మామునూరు విమానాశ్రయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని కేంద్రాన్ని కోరినట్లు సీఎం తెలిపారు. కార్గో, ఎంఆర్‌ఓ, హ్యాంగర్ వంటి సదుపాయాల ఏర్పాటుపైనా ప్రతిపాదనలు ఉన్నాయి. విమానాశ్రయానికి తగిన పేరును సూచించాలని ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# కోదాడలో కొలువుల జాతర.. యువతకు కొత్త భరోసా!

## 350 కంపెనీలు..53వేల మందికి పైగా నమోదు









- 5,620 మంది షార్ట్‌లిస్ట్.. 3,500కుపైగా కొలువులు దక్కే అవకాశం
- తొలి రెండు గంటల్లోనే 700 మందికి ఉద్యోగాలు





- ఐటీ, ఫార్మా, తయారీ, విమానయానం, వైద్యం, బ్యాంకింగ్ తదితర రంగాల్లో నియామకాలు
- మట్టిలో మాణిక్యాలకు ఉద్యోగాలే లక్ష్యం" : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ప్రజా ప్రభుత్వం వచ్చాక 60 వేల ఉద్యోగాలు" : గడ్డం ప్రసాద్
- నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలన్నదే ఉత్తమ్ తపన" : గుత్తా





కోదాడ, నేటిధాత్రి:

కోదాడ పట్టణంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు నిరుద్యోగ యువత పోటెత్తింది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది యువత తరలిరావడంతో కోదాడ పట్టణం కిక్కిరిసిపోయింది. సుమారు 350 ప్రముఖ కంపెనీలు ఉద్యోగ నియామకాలకు ముందుకు రాగా, 53 వేల మందికి పైగా యువత నమోదు చేసుకున్నారు. వీరిలో 5,620 మంది అభ్యర్థులను వివిధ కంపెనీలు ఉద్యోగాలకు షార్ట్‌లిస్ట్ చేశాయి. 3,500 మందికిపైగా ఉద్యోగాలు దక్కే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

ఉదయం ప్రారంభమైన కొద్దిసేపటికే నియామక ప్రక్రియ ఊపందుకుంది. తొలి రెండు గంటల్లోనే 700 మందికిపైగా యువత ఉద్యోగాలు సాధించారు. స్క్రీనింగ్ పరీక్షలు, సాంకేతిక పరీక్షలు, వ్యక్తిగత ఇంటర్వ్యూల అనంతరం పలువురికి కంపెనీల ప్రతినిధులు అక్కడికక్కడే నియామక పత్రాలు అందజేశారు. మిగిలిన కంపెనీల్లో ఎంపిక ప్రక్రియ రోజంతా కొనసాగింది.

### ప్రముఖ కంపెనీల క్యూ

ఐటీ, ఫార్మా, తయారీ, విమానయానం, మౌలిక సదుపాయాలు, వైద్యం, బ్యాంకింగ్, రిటైల్ తదితర రంగాలకు చెందిన 350 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొన్నాయి. ఫాక్స్‌కాన్, ఎల్అండ్‌టీ, మహీంద్రా, టాటా, అరవింద్, ఎంఎస్ఎన్, మెట్రో, గూగుల్, ఇండిగో, అపోలో, మెడ్‌ప్లస్ తదితర ప్రముఖ సంస్థలు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చాయి. ఎల్అండ్‌టీ సంస్థ 40 మంది యువతను ఎంపిక చేసి సగటున నెలకు రూ.21 వేల వేతనం అందించనున్నట్లు తెలిపింది.

### మట్టిలో మాణిక్యాలకు కొలువులు

జాబ్‌మేళాలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో రైతులు తమ భూములను అమ్ముకుని పిల్లలను చదివించారని, వారి కష్టానికి తగిన ఫలితం దక్కేలా గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాల్లాంటి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో మెగా జాబ్‌మేళా నిర్వహించామని తెలిపారు. దేశంలో పేరుగాంచిన 350 కంపెనీలు ఇక్కడికి వచ్చాయని, 30 వేల మందికిపైగా నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం తరలివచ్చారని చెప్పారు.

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల ప్రజలే తమ కుటుంబ సభ్యులని ఉత్తమ్ పేర్కొన్నారు. గత 34 ఏళ్లుగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా, రెండుసార్లు ఎంపీగా ప్రజాసేవలో ఉన్నానని తెలిపారు. జాబ్‌మేళాలో కొందరికి వెంటనే నియామక పత్రాలు అందిస్తున్నామని, మరికొందరిని కంపెనీలు పూర్తి స్థాయి ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తాయని చెప్పారు. ఉద్యోగాలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా తన కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

### మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే : ఉత్తమ్

తెలంగాణలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యువతకు ఉపాధి కల్పించడం ద్వారా వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

### యువత జీవితాల్లో కొత్త అధ్యాయం

కోదాడ జాబ్‌మేళా నిరుద్యోగ యువత జీవితాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు సుమారు 60 వేల ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు రంగంలోనూ యువతకు విస్తృత అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్య, ఉపాధి హక్కులను సమర్థంగా అమలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

### ఉత్తమ్-పద్మావతి దంపతుల తపన

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి దంపతులు నిరంతరం కృషి చేస్తున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలనే తపనతోనే ఇంత భారీ జాబ్‌మేళా నిర్వహించారని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీరు, రహదారుల అభివృద్ధికి సుమారు రూ.10 వేల కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారని, రైతుల సంక్షేమం, సాగునీటి సదుపాయాలు,యువతకు ఉపాధి కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

### రైతుకు నీరు.. పేదకు సన్నబియ్యం.. యువతకు కొలువులు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో సాగునీరు, పౌరసరఫరాల శాఖల ద్వారా రైతులకు సాగునీరు అందించడంతో పాటు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. శాసనసభలో సీనియర్ నాయకుడైన ఉత్తమ్ ఏడుసార్లు చట్టసభలకు ఎన్నికయ్యారని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు కేంద్రంగా ఫ్యూచర్ సిటీ, యువతకు నైపుణ్యాలు అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతోందన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కోదాడలో జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. కోదాడలో టాస్క్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి శ్రీధర్‌బాబుకు ధన్యవాదాలు తెలిపారు.

### ఉద్యోగాల కోసం కిక్కిరిసిన ప్రాంగణం

ఉదయం నుంచే యువత తమ విద్యార్హతలకు అనుగుణంగా కంపెనీల స్టాళ్లను సందర్శించారు. ఒకే అభ్యర్థి పలు కంపెనీల్లో అవకాశాలను పరిశీలించుకునేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విమానయానం, అనుబంధ రంగాల్లో ఉద్యోగాలు కోరుకునే యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపట్టాల్సిన అవసరం ఉందని ఇండిగో ప్రతినిధులు సూచించారు. జాబ్‌మేళాను తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి తదితరులు సందర్శించారు. కంపెనీల ప్రతినిధులు, ఉద్యోగార్థులు, ఎంపికైన అభ్యర్థులతో మాట్లాడి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె.నరసింహ, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు, రెవెన్యూ, వైద్య, పంచాయతీరాజ్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ లక్ష్యంలో తెలంగాణ కీలకం



- 2047 నాటికి రూ.3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థే లక్ష్యం: భట్టి విక్రమార్క
- పెట్టుబడులు.. పరిశ్రమలు.. ఉపాధి అవకాశాల విస్తరణపై దృష్టి
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ వాటా 5 నుంచి 10 శాతానికి పెంపు
- సమతుల్య అభివృద్ధికి క్యూర్-ప్యూర్-రేర్ విధానం

హైదరాబాద్, నేటిధాత్రి:

వికసిత్ భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 2047 నాటికి తెలంగాణను రూ.3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రభుత్వ రుణాలపైనే ఆధారపడకుండా ప్రైవేటు, సంస్థాగత పెట్టుబడులను భారీగా ఆకర్షించడం,పరిశ్రమలు-మౌలిక వసతులు-ఉపాధి అవకాశాలను పెంచడం లక్ష్యమన్నారు. యువత నైపుణ్యాలు, ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య అభివృద్ధికి క్యూర్-ప్యూర్-రేర్ విధానాన్ని అమలు చేస్తున్నామని, సుమారు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధితో భవిష్యత్ ఆర్థిక, పారిశ్రామిక అవకాశాలను విస్తరించనున్నట్లు భట్టి తెలిపారు. కేంద్రం-రాష్ట్రాలు సహకార సమాఖ్య స్ఫూర్తితో కలిసి పనిచేసి పెట్టుబడులు, ఉపాధి, ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# ప్రకృతి తెచ్చిన కరువు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరువు!

- నీళ్లున్నా మోటార్లు ఆన్ చేయరు. కరెంటు ఉన్నా ఉత్పత్తి చేయరు
- కన్నెపల్లి మోటార్లు నడిపితే రోజుకు 2 టీఎంసీలు ఎత్తొచ్చు
- అన్నారం, సుందిల్ల సురక్షితమేనని కేంద్ర సంస్థ తేల్చింది
- 3,300 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి నిలిపివేత
- "కేసీఆర్‌కు పేరు వస్తుందనే రైతుల ఉసురుపోసుకుంటున్నారు"
- "8 టీఎంసీలు ఎత్తి.. 84 టీఎంసీలు వాడామనడం పచ్చి అబద్ధం"
- "కొడంగల్-నారాయణపేట అంచనాలు ఐదు రెట్లు ఎలా పెరిగాయి?"



హైదరాబాద్, నేటి ధాత్రి:

రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్ సమస్యలకు ప్రకృతిని సాకుగా చూపుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదని.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో వచ్చిన కరువని విమర్శించారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

### 84 టీఎంసీలు ఎక్కడ వాడారు?

శ్రీశైలం నుంచి తెలంగాణ ఈ ఏడాది 84 టీఎంసీల నీటిని వినియోగించిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అసెంబ్లీలో చెప్పడం వాస్తవ విరుద్ధమని హరీశ్‌రావు అన్నారు. కల్వకుర్తి కింద ఇప్పటివరకు కేవలం 8 టీఎంసీలే ఎత్తారని.. 84 టీఎంసీలు వాడితే ఆ నీళ్లు ఎక్కడికి వెళ్లాయో చెప్పాలని ప్రశ్నించారు. కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత అత్యల్ప వినియోగం కాంగ్రెస్ హయాంలోనే నమోదైందన్నారు.

### "కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయండి"

అన్నారం, సుందిల్ల బ్యారేజీలపై కేంద్ర ప్రభుత్వ సంస్థ నిర్వహించిన పరీక్షల్లో కాంక్రీట్ పనుల పరిస్థితి మెరుగ్గా ఉందని నివేదిక పేర్కొందని హరీశ్‌రావు తెలిపారు. మేడిగడ్డలో కుంగిన ఏడో బ్లాక్ మినహా మిగతా బ్లాకులు సురక్షితంగా ఉన్నట్లు నివేదికలో ఉందన్నారు.

మేడిగడ్డ వద్ద నీటి మట్టం 96 మీటర్లు ఉండగా.. కన్నెపల్లి పంప్‌హౌస్‌కు 93.5 మీటర్ల మట్టం సరిపోతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మోటార్లు నడిపితే రోజుకు రెండు టీఎంసీల వరకు నీటిని ఎత్తుకునే అవకాశం ఉందన్నారు. "కేసీఆర్‌కు పేరు వస్తుందనే రాజకీయ కక్షతోనే మోటార్లు నడపడం లేదు" అని ఆరోపించారు.

### 3,300 మెగావాట్ల ఉత్పత్తి నిలిపివేత

విద్యుత్ రంగంలోనూ ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. యాదాద్రి విద్యుత్ కేంద్రంలో 4,000 మెగావాట్ల సామర్థ్యానికి బదులుగా సుమారు 1,500 మెగావాట్లే ఉత్పత్తి అవుతోందన్నారు. భద్రాద్రిలో 540, కొత్తగూడెంలో 800 మెగావాట్ల ఉత్పత్తి నిలిచిపోయిందని.. మొత్తంగా సుమారు 3,300 మెగావాట్ల ఉత్పత్తి అందుబాటులో లేకుండా పోయిందని పేర్కొన్నారు.

దీంతో రైతులు డీజిల్ మోటార్లపై ఆధారపడి రోజుకు రూ.1,500 వరకు ఖర్చు చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ఎల్‌నినో ప్రభావం ముందే తెలిసినా బొగ్గు నిల్వలు పెంచుకుని విద్యుత్ కేంద్రాలను ఎందుకు సిద్ధం చేయలేదని ప్రశ్నించారు.

### "కాళేశ్వరంపై విమర్శలు.. కొడంగల్‌పై సమాధానం చెప్పాలి"

కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలు పెరగడానికి ఆయకట్టు, నీటి నిల్వ, పంపింగ్ సామర్థ్యం పెరగడంతో పాటు భూసేకరణ వ్యయం పెరగడం కారణమని హరీశ్‌రావు తెలిపారు. అయితే కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం అంచనా రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు ఎలా పెరిగిందో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

### "నీళ్లు, కరెంటుపై దృష్టి పెట్టండి"

సాగునీరు, విద్యుత్ సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామనే భయంతోనే బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. బురద రాజకీయాలు మాని ప్రజలకు నీళ్లు, విద్యుత్ అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. కన్నెపల్లి మోటార్లు నడిపి గోదావరి నీటిని ఎత్తాలని, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని పునరుద్ధరించి రైతులకు 24 గంటల విద్యుత్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం అంచనాలపై ప్రశ్నిస్తున్న ప్రభుత్వం.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గానికి సంబంధించిన కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం అంచనాల పెరుగుదలపై సమాధానం చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

మొదట జీవో 69 ప్రకారం రూ.1,450 కోట్లుగా ఉన్న అంచనా.. మొదటి సవరణలో రూ.2,945 కోట్లు, రెండో సవరణలో రూ.4,725 కోట్లు, మూడో సవరణలో రూ.6,825 కోట్లకు పెరిగిందని తెలిపారు. పనులు పెద్దగా ప్రారంభం కాకముందే అంచనాలు ఇంత భారీగా ఎందుకు పెరిగాయో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించాలని డిమాండ్ చేశారు.

### "బీఆర్ఎస్ గొంతు నొక్కేందుకే సస్పెన్షన్లు"

అసెంబ్లీలో సాగునీరు, విద్యుత్ సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామనే భయంతోనే బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేశారని హరీశ్‌రావు ఆరోపించారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను రికార్డు నుంచి వెనక్కి తీసుకుని విచారం వ్యక్తం చేసినప్పటికీ తమపై చర్యలు తీసుకున్నారని అన్నారు. రిటైర్డ్ ఇంజనీర్లు ఇచ్చిన సలహాలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కూడా హరీశ్‌రావు తప్పుబట్టారు. వృద్ధ ఇంజనీర్లను బెదిరించడం అహంకారానికి నిదర్శనమని విమర్శించారు.

### "కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయండి"

రాజకీయ విమర్శలు పక్కనపెట్టి రైతులకు నీరు, విద్యుత్ అందించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కన్నెపల్లి మోటార్లు నడిపి గోదావరి నీటిని ఎత్తాలని, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తిని పునరుద్ధరించి రైతులకు నిరంతర విద్యుత్ అందించాలని కోరారు.

## గణేశుడికి భక్తిశ్రద్ధలతో మహిళలు దీపారాధన



**భూపాలపల్లి, నేటిధాత్రి:** గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 24 వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో గణేష్ మండపంలో మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా దీపారాధన కార్యక్రమం నిర్వహించారు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో గణేష్ మండపానికి చేరుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రమిదల్లో దీపాలను వెలిగించారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో దీపారాధన చేశారు. మహిళలంతా ఒకే చోట దీపాలను వెలిగించడంతో గణేష్ మండపం మొత్తం దీపాల వెలుగులతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గణనాథుడి సన్నిధిలో దీపాలను వెలిగించి పూజలు నిర్వహించడం ద్వారా భక్తులు ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు భక్తి గీతాలతో, పూజా కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. గణేష్ మండపం వద్ద జరిగిన దీపారాధన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గణేష్ నవరాత్రుల సందర్భంగా అన్నదానం



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 2వార్డు ఆకుదారి వార్డులో గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించిన తెలంగాణ స్టేట్ ఎస్సీ సంఘం స్టేట్ యూత్ ప్రెసిడెంట్ దళిత రత్న అవార్డు గ్రహీత గజ్జె రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుడి ఆశీస్సులు కాలనీ ప్రజలందరిపై ఉండాలి అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని దేవుడిని కోరుకోవడం జరిగిందని వారు అన్నారు

## ఆకులవాడలో 6వ రోజు ఘనంగా గణపతి పూజలు



**పరకాల, నేటిధాత్రి:** పరకాల పట్టణంలోని ఆకులవాడలో మున్నూరు కాపు ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి శనివారం ఆరో రోజు పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారికి అర్చనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆకుల పూజశ్రీ వెంకటేశ్వర్లు,ఆకుల రాణి కృష్ణ దంపతులు పాల్గొని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి ఆశీస్సులు అందించారు. గత ఆరు రోజులుగా ఆకులవాడలో గణనాథుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. దీంతో గణపతి మండపం వద్ద భక్తిశ్రద్ధలతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఆకులవాడ మున్నూరు కాపు సంఘం సభ్యులు,భక్తులు,కుటుంబ సభ్యులు,నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## భాధితలను పరామర్శించిన డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి



**పరకాల, నేటిధాత్రి:** దామెర మండల ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మన్నెం ఇంద్రారెడ్డి తల్లి మన్నెం సరోజన గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మన్నెం సరోజన మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ,కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ వీసం రమణారెడ్డి,దామెర మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్,జిల్లా నాయకులు గంకిడి బుచ్చిరెడ్డి,తీగుల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్ తో యువకుడు మృతి.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** విద్యుదాఘాతంతో బీ.జే.వైఎం. మండల జనరల్ సెక్రటరీ జంపుల అరవింద్ (26) మృతి.. శుక్రవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా గాంధీనగర్ మైసమ్మ దేవాలయం గణేష్ మండపం వద్ద విద్యుత్ తీగలకు తగిలిన కాషాయ జెండా.. విద్యుత్ తీగలు తొలగిస్తుండగా అరవింద్‌తో పాటు మరో యువకుడికి షాక్.. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అరవింద్ మృతితో తర్నికల్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జి.ఎం.ఆర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానం.

**కుంకుమ పూజలు నిర్వహించిన మహిళలు...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జి.ఎం.ఆర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున ఐదవ రోజును పురస్కరించుకొని కరుణాకర్ రావు బిందు దంపతులు గణనాథునికి పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం గణేష్ మండపం నందు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. సుమారు 51 మంది మహిళలు కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఐదవ రోజున పురస్కరించుకొని దాతలు కొలుగూరి జ్యోతి, విజయ్ దంపతులు వారి కుమార్తె ఆశ్రిత (తెలంగాణ స్టేట్ ర్యాంక్ 410) కు ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎం.బి.బి.ఎస్ సీట్ రావడం వల్ల శుక్రవారం గణేషుడి కి అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం జరిపి మొక్కలు చెల్లించడం జరిగింది. అనంతరం ఉస్మానియా మెడికల్ కళాశాలలో మెడికల్ సీట్ సాధించిన విద్యార్థినికి జిఎంఆర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా సాయంత్రం రాజన్న సార్ బృందం చే భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జి.ఎం.ఆర్ అభివృద్ధి కమిటీ నాయకులు, సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## విజయగణపతి సన్నిధిలో నిత్య అన్నదానం

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు...**



**నస్పూర్, నేటిధాత్రి:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ వార్డులో ఏర్పాటు చేసిన విజయగణపతి గణేష్ మండలి ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు భక్తులకు అన్నప్రసాద వితరణ చేపడుతున్నారు. శనివారం కట్ట వనిత--రమేష్ బాబు దంపతులు విజయగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు మండలి వద్దకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణంలో సేవలు అందించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మండలి నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలు విజయవంతంగా కొనసాగేందుకు భక్తులు, స్థానికులు సహకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

## నర్సంపేట ఆసుపత్రి సమస్యలపై సూపరింటెండెంట్ కు వినతి



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలోని వరంగల్ జిల్లా మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రిలోని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా సమాచార కేంద్రం కమిటీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దామోదరి బాయికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆసుపత్రి ఆవరణ వద్ద ఆర్టీసీ బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలని, సిబ్బంది బయోమెట్రిక్ హాజరును క్రమబద్ధీకరించాలని కోరారు. అలాగే ఆసుపత్రిలో లేని పేషెంట్ల పేరిట భోజనం నిధులు పక్కదారి పడుతున్నాయని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. స్పందించిన అధికారుల హామీ:స్పందించిన సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో రోడ్డు మరమ్మతులు పూర్తి చేయిస్తామని, ఆర్టీసీ అధికారులకు దరఖాస్తు చేస్తామన్నారు. బయోమెట్రిక్ విధానాన్ని పునరుద్ధరించడంతో పాటు, భోజనం అవకతవకలపై విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. నాయకులు ఆర్టీసీ డీఎం సరస్వతితో ఫోన్లో మాట్లాడగా.. సూపరిండెంట్ నుంచి అధికారికంగా లేఖ అందగానే బస్‌స్టాప్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార కేంద్రం అధ్యక్షుడు గిరగాని సుదర్శన్ గౌడ్, స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభా సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, కాసుల వెంకటాచారి, వెంకటరామ్ నరసయ్య,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుమారస్వామి కుటుంబానికి డాక్టర్.పెసరు విజయ్ చందర్‌రెడ్డి ఆర్థిక సహాయం



**పరకాల, నేటిధాత్రి:** మండలంలోని మల్లక్కపేట గ్రామానికి చెందిన రాసమల్ల కుమారస్వామి ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ పెసరు విజయ్ చందర్‌రెడ్డి శనివారం మల్లక్కపేట గ్రామానికి వెళ్లి కుమారస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల అధ్యక్షుడు కాసగాని రాజ్‌కుమార్ గౌడ్,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిక్క వినోద్‌కుమార్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రాసమల్ల నవీన్,శక్తి కేంద్ర ఇన్‌చార్జి దుమల నగేష్,సర్పంచ్ కంటెస్టెడ్ తిక్క స్వరూప,నాయకులు తిక్క రామకృష్ణ,బుర్రి రాజు,బొల్లికొండ జశ్వంత్,క్యాతమొండి హనుమంతరావు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక మండపాల్లో ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి

**ప్రకృతి పరిరక్షణకు ప్రతి భక్తుడు భాగస్వామి కావాలి: ప్రకృతిమిత్ర...**




**నస్పూర్, నేటిధాత్రి:** వినాయక నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రకృతిమిత్ర తెలంగాణ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం నస్పూర్ కలెక్టరేట్ రోడ్డులోని శ్రీ సిద్ధి వినాయక గణేష్ మండపం వద్ద ప్రకృతిమిత్ర సభ్యులు పర్యావరణహిత పదార్థాలను ప్రదర్శిస్తూ భక్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆకు దొప్పలు,అరికే ఆకు పళ్లాలు,బట్ట సంచులు, జనపనార సంచులు,కాగితం సంచులు,స్టీల్ పళ్లాలు,గ్లాసులు, విస్తర్లు తదితర ప్లాస్టిక్ రహిత ప్రత్యామ్నాయాలను ప్రదర్శించారు. "ప్లాస్టిక్ వద్దు.. ప్రకృతి పదార్థాలే ముద్దు", "థర్మోకోల్ పళ్లాలు వద్దు.. ఆకు దొప్పలే ముద్దు" అంటూ నినాదాలు చేస్తూ భక్తులకు అవగాహన కల్పించారు. ప్రకృతిమిత్ర తెలంగాణ వ్యవస్థాపకులు, ప్రభుత్వ వాల్టా అథారిటీ పర్యావరణవేత్త గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ పవిత్రమైన వినాయక మండపాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ప్రసాద వితరణలో ప్లాస్టిక్ సామగ్రికి బదులుగా ప్రకృతిసిద్ధమైన పదార్థాలను వినియోగించాలని కోరారు. మండపాల నిర్వాహకులు స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేసుకుని పునర్వినియోగ పాత్రలను వినియోగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వినాయక నిమజ్జనం సందర్భంగా రసాయన రంగులు,ఇతర కాలుష్యకారక పదార్థాలకు దూరంగా ఉండి సహజమైన పసుపు,కుంకుమ,పూలను మాత్రమే వినియోగించాలని కోరారు. నదులు,చెరువులు, జలాశయాలను కాలుష్యం కాకుండా కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ(జి) స్ఫూర్తితో ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు,హౌసింగ్ సొసైటీ కాలనీ సిద్ధి వినాయక గణేష్ మండలి అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి తమ మండపంలో వినాయక నవరాత్రుల సందర్భంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహిళలు సైతం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రకృతిమిత్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు భక్తుల్లో పర్యావరణ స్పృహ పెంచుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతిమిత్ర సభ్యులు కస్తూరి నాగేశ్వర్,పొన్న మల్లయ్య, శ్రీపతి బాబురావు,టి.సంపత్‌కుమార్, కె.రాజమౌళి,వెంకటేశం, నాన్నయ్య,స్వర్ణలత,సునీత, నీరజ,కమల,పద్మాంజలి, వినాయక మండలి సభ్యులు, కాలనీవాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



**పరకాల, నేటిధాత్రి:** ఇటీవల మృతిచెందిన పలువురి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన రానమల్ల కుమారస్వామి విద్యుత్‌ఘాతానికి గురై మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి, కుమారస్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి,అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పరకాల మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామం సీతారాంపురంలో ఇటీవల మృతిచెందిన ఇండ్ల ఐలయ్య,రాగుల నీలమ్మ,గునిగంటి సుగుణ,దుంపేటి సారయ్య కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. దామెర మండలంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ మన్నెం ఇంద్రారెడ్డి తల్లి మన్నెం సరోజన,దామెర గ్రామానికి చెందిన దుర్గణాల నరసింహారావు,సింగరాజుపల్లి గ్రామ బీఆర్ఎస్ నాయకుడు,ఉపసర్పంచ్ ఉప్పుల శ్రీను తండ్రి రామిరెడ్డి మృతిచెందడంతో వారి పార్థివదేహాలను చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ,తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొల్లోనిపల్లిలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఆకస్మిక తనిఖీ

**పాఠశాలల విద్యార్థుల లెక్కల సామర్థ్యాన్ని పరిశీలన...**

**భూభారతి రీ-సర్వేపై గ్రామస్థులకు అవగాహన....**



నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట డివిజన్ నల్లబెల్లి మండలం బొల్లోనిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను, శనిగరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్.. వారి లెక్కల సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు గణితంలోని వివిధ అంశాలపై ప్రశ్నలు వేసి, వారు సమస్యలను ఏ విధంగా పరిష్కరిస్తున్నారో తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రగతి, పాఠ్యాంశాలపై అవగాహనను పరిశీలించారు. అనంతరం పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక వసతులు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థుల్లో అభ్యసనా సామర్థ్యాలను మరింత పెంపొందించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నల్లబెల్లి తహసీల్దార్ కృష్ణ, సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

**రీ-సర్వే ప్రక్రియలో గ్రామస్థులు సహకరించాలి:కలెక్టర్ డాక్టర్ సత్య శారద...**



నల్లబెల్లి మండలం అర్షనపల్లి గ్రామంలో భూభారతి రీ-సర్వేపై నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.

ఈ సందర్భంగా భూభారతి రీ-సర్వే ప్రక్రియ, భూ వివరాల నమోదు, సర్వే సమయంలో భూ యజమానులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,

రీ-సర్వే ద్వారా కలిగే ప్రయోజనాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

రీ-సర్వే ప్రక్రియలో గ్రామస్థులు సహకరించాలని, తమ భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. భూ వివరాల్లో ఏమైనా తేడాలు, అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామ సభలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏడి సర్వే మరియు రికార్డ్స్ అధికారి శ్రీనివాసులు, నల్లబెల్లి తహసిల్దార్ కృష్ణా ,ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మిల్లుల మూతతో కార్మికుల కష్టాలు



**పది రోజులుగా ఉపాధి కరువు.. ఆకలితో అలమటిస్తున్న కుటుంబాలు --- మిల్లర్ల సమస్యలు పరిష్కరించి వెంటనే మిల్లులు తెరిపించాలి...**

**తొర్రూరు డివిజన్, నేటిధాత్రి:** పది రోజులుగా ఉపాధి లేక అవస్థలు.. వెంటనే సమస్య పరిష్కరించాలని టీయూసీఐ డిమాండ్ మహబూబాబాద్: రైస్ మిల్లులు మూతపడటంతో వాటిపై ఆధారపడి జీవిస్తున్న హమాలీ, మిల్ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా రైస్ మిల్లులు బంద్ కావడంతో లక్షలాది మంది కార్మికులకు ఉపాధి కరువై ఆకలి కేకలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైస్ మిల్లర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి మిల్లులను పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిల్లులు మూతపడటంతో రోజువారీ కూలీపై ఆధారపడే హమాలీ కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా దళిత, గిరిజన, అట్టడుగు వర్గాలకు చెందిన అనేక మంది హమాలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. ఉపాధి కోసం ఛత్తీస్‌గఢ్, బీహార్, బెంగాల్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి వలస వచ్చిన కార్మికులు సైతం మిల్లులు మూతపడటంతో పనులు లేక ఇబ్బందులు పడుతున్నారని రవి తెలిపారు. కొందరు కార్మికులు ఉపాధి లేక తిరిగి స్వగ్రామాలకు వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొందన్నారు. యుద్ధప్రాతిపదికన చర్చలు జరపాలి రైస్ మిల్ యజమానులు, సివిల్ సప్లై అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం మిల్లుల మూసివేతతో కార్మిక కుటుంబాలపై పడుతున్న ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. అలాగే హమాలీ కార్మికుల కోసం సమగ్ర వేతన చట్టాన్ని తీసుకురావడంతో పాటు ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 20 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్న ప్రతి రైస్ మిల్లులో పీఎఫ్ సౌకర్యం కల్పించేలా కార్మిక శాఖ, ప్రావిడెంట్ ఫండ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మిల్లులు వెంటనే తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రవి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాం పుల్లయ్య, కార్మిక నాయకులు శ్రీను, సూరజ్, శివ, వీరన్న, వెంకట్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 108 రకాల ప్రసాదాలతో గణనాథునికి నైవేద్యం

**400 మంది కాలనీవాసులకు ప్రసాద వితరణ...**



**భూపాలపల్లి ,నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు మంజునగర్ వద్దగల శ్రీ వినాయక కాలనీ (వెంగళరావు వెంచర్)లో వినాయక నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా గణనాథునికి 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం సమర్పించారు. కాలనీలోని కుటుంబ సభ్యులు స్వయంగా వివిధ రకాల ప్రసాదాలను తయారు చేసి తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో వినాయకుడికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సుమారు 400 మంది కాలనీవాసులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి పైతరి మహేష్ మాట్లాడుతూ.. శ్రీ వినాయక కాలనీలో సుమారు 300 కుటుంబాలు నివసిస్తున్నాయని, కాలనీవాసులందరి సహకారంతో ఒకే గణపతిని ప్రతిష్ఠించి నవరాత్రులను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

▶▶ఖైదీలకు నాణ్యమైన వసతులు కల్పించాలి...

▶▶నర్సంపేట ప్రత్యేక మహిళా జైలును పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి.నిర్మలాగీతాంబ...



**నర్సంపేట, నేటిధాత్రి:** చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు ఉచిత న్యాయ సేవాధికార సంస్థ అందిస్తున్న సేవలను బాధితులు, ఖైదీలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ వి.బి.నిర్మలా గీతాంబ సూచించారు. శనివారం నర్సంపేటలోని ప్రత్యేక మహిళా జైలుతో పాటు కోర్టు ప్రాంగణాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలులోని మహిళా ఖైదీలతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వసతులు, న్యాయ సహాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా న్యాయ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖైదీలకు వడ్డిస్తున్న ఆహారం నాణ్యత, పరిమాణం, వంటగది పరిశుభ్రతను స్వయంగా పరిశీలించి ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ (ఎన్ఏఎల్ఎస్ఏ) మార్గదర్శకాల ప్రకారం త్రైమాసిక నివేదికలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. లోక్ అదాలత్‌లపై అవగాహన పెంచాలి అనంతరం నర్సంపేట కోర్టు ప్రాంగణాన్ని సందర్శించిన ప్రధాన న్యాయమూర్తి, అక్కడి పరిస్థితులపై సంతృప్తి వ్యక్తం చేశారు. కక్షిదారులు, న్యాయవాదులకు ఉచిత న్యాయ సేవలు, లోక్ అదాలత్ ప్రయోజనాలు మరియు ప్రత్యామ్నాయ వివాద పరిష్కార (ఏడిఆర్) మార్గాలపై నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించాలని న్యాయాధికారులకు స్పష్టం చేశారు. రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కందుకూరి పూజ, నర్సంపేట మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రతీక్ సిహాగ్, న్యాయమూర్తులు ఎం.డి.యూసుఫ్, పి.గిరిధర్, జైలు సూపరింటెండెంట్ ప్రవంతి, జైలు సందర్శక న్యాయవాది సునీత, ప్యానెల్ న్యాయవాది డి.సాంబయ్య మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

# గణపతికి లక్ష మోదక ఉండ్రాళ్ళ అర్చన, అమ్మవారికి కుంకుమ పూజలు

▶▶ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణనాధుని వేడుకలు...





**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండలో ఆర్యవైశ్య సంఘం ఏ కార్యక్రమం చేపట్టినా అది కేవలం ఒక వేడుకలా కాకుండా, సంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా నిర్వహిస్తున్నారు. సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణలోను, ట్రెడిషనల్ ట్రెండ్ సెట్టింగ్‌లోను ఎప్పుడూ ఆర్యవైశ్యులే అగ్రభాగాన నిలుస్తారని మరోసారి నిరూపించారు. ప్రత్యేకించి గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నెక్కొండ ఆర్యవైశ్య సంఘం పట్టణ, మండల శాఖలు, నెక్కొండ వాసవి కళ్యాణ మండప శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, రూపొందించుకుంటున్న కార్యాచరణ ప్రణాళికలు నియమబద్ధంగా సాగుతున్నాయి. ప్రత్యేకించి గణపతి శోభాయాత్ర ఊరేగింపులో మహిళామూర్తులు సంప్రదాయ దుస్తులు ధరించి, మంగళహారతులు పడుతూ, భక్తి గీతాలాపనలతో ముందుకు సాగుతున్న దృశ్యం ప్రతి ఒక్కరినీ అలరించడమే కాకుండా పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. సమాజంలో సంప్రదాయ విలువలను కాపాడుతూ, ఇటువంటి దివ్యమైన కార్యక్రమాలను చేపడుతూ ముందుకు సాగుతున్నారు. గణపతిని శాకాంబరీ రూపంలో కూరగాయలతో అలంకరించి పూజలు చేసారు. పవిత్రమైన గణపతి నవరాత్రుల సమయంలో నెక్కొండలో వేంచేసి ఉన్న ఆర్యవైశ్య గణపతి మంటపం ఒక దివ్యమైన శోభతో విలసిల్లుతోంది. గణపతికి లక్ష ఉండ్రాల అభిషేకం, పరాశక్తికి కుంకుమార్చన అత్యంత వైభవంగా నిర్వహించారు.. లక్ష ఉండ్రాళ్ళ అభిషేకార్చన.. ఆధ్యాత్మికంగా 'ఉండ్రము' లేదా 'మోదకము' అంటే పరమానందానికి సంకేతం. వేదాలలో గణపతికి "మోదకప్రియః" అని పేరు. ఉండ్రంలో వెలుపల బియ్యపు పిండి అహంకారానికి, విజ్ఞానానికి ప్రతీక అయితే, లోపల ఉండే పూర్ణం పరమాత్మ తత్వానికి, భక్తికి సంకేతం. అజ్ఞానమనే పొరను తొలగించి, లోపల ఉన్న నిర్మలమైన భక్తిని ఆ స్వామికి అర్పించడమే ఈ లక్ష ఉండ్రాల అభిషేకం యొక్క అంతరార్థమని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి, వేద జ్యోతిష పండితులు శ్రవణ శాస్త్రి తెలిపారు. అలాగే సర్వమంగళ ప్రదాయిని అయిన అమ్మవారికి నిర్వహించే కుంకుమార్చన గృహాలలో సౌభాగ్యాన్ని, ఐశ్వర్యాన్ని, ప్రశాంతతను నింపుతుందన్నారు. గణపతి బుద్ధికి, సిద్ధికి అధిపతి అయితే, అమ్మవారు లక్ష్మీ రూపిణిగా ఐశ్వర్య ప్రదాయినిబ్లవడంతో ఈ ఇద్దరి అనుగ్రహం ఒకే మంటపంలో ఆర్యవైశ్యులు నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా సమాజానికి లభించడం పూర్వజన్మ సుకృతంగా గుర్తు చేశారు. ఆర్యవైశ్య సమాజం ఎప్పుడూ ధర్మానికి, సమాజ సేవకు, దేవతా ఆరాధనకు ముందుంటుందనీ ,ఈ మహత్కార్యాన్ని ఇంత వైభవంగా ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, భక్తులకు ఆ విఘ్నేశ్వరుడు, జగన్మాత ఆయురారోగ్య ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చేపట్టే ప్రతి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాన్ని ఇదే ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించి సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు తాటిపల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు దొడ్డ విజయకుమార్, వాసవి కళ్యాణ మండపం అధ్యక్షుడు తాళ్లూరి నరసింహ స్వామి, మాజీ సొసైటీ చైర్మన్ మారం రాము, ఆర్యవైశ్య సంఘం మండల ప్రతినిధులు నంగునూరి భాస్కరరావు, శివయ్య, దొడ్డ నగేష్ , దుబ్బ నాగరాజు, కొమురవెల్లి సతీష్, వేములపల్లి శ్రవణ్, నంగునూరు కృష్ణమూర్తి, చిదురాల వీరభద్రయ్య,వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోసిన మాస వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** కుదురుపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ మాస కార్యక్రమం సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు సూపర్వైజర్ స్పందన అంగన్వాడి టీచర్ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబరు నెలలో అంగన్వాడి కేంద్రంలో జాతీయ పోషణ మాస కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారు దీని యొక్క ప్రధాన ఉద్దేశం గర్భిణీలు బాలింతలు పాలిచ్చే తల్లులు తీసుకోవలసిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించడం చిన్నపిల్లల్లో పోషణ ఆహారం లోపాన్ని నివారించడం ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవడం మన అంగన్వాడి మన బాధ్యత నినాదంతో అంగన్వాడీ కేంద్రాల్లో కేంద్రాల బలోపేతానికి సమాజాన్ని భాగస్వామ్యం చేయడం లక్ష్యం ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిరా గ్రామ సర్పంచ్ సమ్మిరెడ్డి ఉప సర్పంచ్ యశోద హెడ్మాస్టర్ సతీష్ అంగన్వాడి టీచర్ నిర్మల ఆయా శంకరమ్మ గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు

# ది కాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదానం.

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ...**



**కోదాడ, నేటిధాత్రి:** పట్టణ పరిధిలోని వర్తక సంఘం బజార్‌లో ది కోదాడ కాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య గణనాథుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, కోదాడ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడుతుందని అన్నారు. కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను ది కోదాడ కాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, వ్యాపారులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణనాథుడి నామస్మరణతో వర్తక సంఘం బజార్ పరిసరాలు సందడిగా మారాయి. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదానంతో వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అర్వపల్లి హనుమంతరావు, సెక్రటరీ గడ్డం రాంబాబు, కోశాధికారి సముద్రాల బదరీన్, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# అడ్డా కార్మికులకు ప్రత్యేక స్థలం కేటాయించాలి



▶▶మౌలిక వసతులు కల్పించాలి.. ఎంపీ వంశీకృష్ణకు హెచ్ఎంఎస్ వినతి...

**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల పట్టణంలో రోడ్ల పక్కన ఉపాధి కోసం ఎదురుచూస్తున్న అడ్డా కార్మికులకు శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక స్థలం కేటాయించి,కనీస మౌలిక వసతులు కల్పించాలని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓవర్ బ్రిడ్జి,ముక్రం చౌరస్తా తదితర ప్రాంతాల్లో వందలాది మంది అడ్డా కార్మికులు ఎండ, వర్షం ట్రాఫిక్ మధ్య పనుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని తెలిపారు. కార్మికుల కోసం సురక్షితమైన ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేసి షెడ్లు,తాగునీరు, మరుగుదొడ్లు,విద్యుత్ దీపాలు, బెంచీలు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. అలాగే అడ్డా కార్మికులను ఈ–శ్రమ,సంక్షేమ పథకాలతో అనుసంధానం చేసేందుకు ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అధికారులు,కార్మిక శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకోవాలని హెచ్ఎంఎస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి. షఫీ, మంచిర్యాల నగర అధ్యక్షుడు ఎం.డి. హుస్సేన్,జిల్లా కార్యదర్శి తగురం శ్రీనివాస్,నాయకుడు పల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయి పర్యటన



**24,25వ డివిజన్లలో సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు**

**మంచిర్యాల, నేటిధాత్రి:** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 24,25వ డివిజన్ లోని సింగపూర్,తాళ్లపల్లి ఆర్ఆర్ కాలనీల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు శనివారం సింగరేణి జీఎం శ్రీనివాస్‌తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్లలోని ప్రజలను నేరుగా కలుసుకుని స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని,వాటికి పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య--మహేష్,మున్సిపల్ అధికారులు,స్థానిక కార్పొరేటర్లు బోడ్డు పద్మ--తిరుపతి,తోట రజిత--శ్రీనివాస్,ఇతర కార్పొరేటర్లు,నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం



**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని సీఎస్ఐ ఎస్సీ కాలనీ ఒకటో వార్డులో టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువత ఐకమత్యంతో ఆధ్యాత్మిక,సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,అష్టైశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టైగర్స్ యూత్ నాయకులు మంద ఆనంద్,బొచ్చు రవికుమార్,బొచ్చు రమేష్,ఒంటేరు రాజేష్,టైగర్స్ యూత్ సభ్యులు,యువకులు,పెద్దలు,కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి సెక్యూరిటీ గార్డ్ కి డాక్టరేట్



**మందమర్రి, నేటిధాత్రి:** మందమర్రి ఎస్ అండ్ పి సి డిపార్ట్మెంట్లో సీనియర్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్న కే.ఆర్. సంపత్ జానపద కళా రంగంలో ఫోక్ డాన్సర్ గా అనేక విజయాలు సాధించినందుకు తమిళనాడు పాండిచ్చేరిలో యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ పీస్ కౌన్సిల్ ( జర్మన్ ) వారి చేతుల మీదుగా ఫోక్ డ్యాన్స్ లో "డాక్టరేట్" అందుకోవడం జరిగింది. ఇటీవలే కోల్ ఇండియాలో ఫోక్ డాన్సులో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది

# గణేష్ లడ్డూ వేలంలో విశేష స్పందన: రూ.1.50 లక్షలకు లడ్డూను దక్కించుకున్న స్క్వేర్ 9 అధినేత సన్నితి నాగప్రసాద్

▶▶ముగిసిన మహాదేవ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ గణేష్ ఉత్సవాలు...

▶▶భక్తుల జయజయధ్వానాల నడుమ ఘనంగా లడ్డూ వేలం పాట....





**శేరిలింగంపల్లి, నేటిధాత్రి :** నగరంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ముగిశాయి. ఇందులో భాగంగా మహాదేవ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తుల ఉత్సాహం, జయజయధ్వానాల నడుమ ఘనంగా జరిగింది. ఈ వేలం పాటలో స్థానిక భక్తులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వాతావరణం అంతా పండుగ కోలాహలంతో నిండిపోయింది. పోటీపడి వేలం పాట పాడిన భక్తుల్లో.. ప్రముఖ సంస్థ 'స్క్వేర్ 9' కంపెనీ అధినేత సన్నితి నాగప్రసాద్ రూ. 1,50,000 (లక్షా యాభై వేల రూపాయలు) పలికి గణనాథుడి దివ్య ప్రసాదమైన లడ్డూను కైవసం చేసుకున్నారు. స్వామివారి లడ్డూను దక్కించుకోవడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేస్తూ, గణపతి దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ప్రతినిధులు, మహాదేవ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు సన్నితి నాగప్రసాద్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందించారు. గణనాథుడి దివ్య ఆశీస్సులతో నగర ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని వారు ఆకాంక్షించారు. నవరాత్రుల పొడవునా ప్రతిరోజూ పూజా కార్యక్రమాలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన భక్తులకు, స్థానికులకు, పోలీసు శాఖకు మరియు దాతలకు మహాదేవ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ




**ఎనుమాముల, నేటిధాత్రి:** వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎనుమాముల సాయి గణేష్ కాలనీ రోడ్ నంబర్--2లో సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎనుమాముల సీఐ జువ్వాజి సురేష్ పాల్గొని భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. కాలనీల్లో భద్రతను పెంచేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, పోలీసు సిబ్బంది, వినాయక కమిటీ ప్రతినిధులు మాదిరెడ్డి సాంబరెడ్డి, బోడబావ్ సింగ్, గుజ్జుల రాకేష్‌రెడ్డి, నాగరాజు, నరసింహాచారి, సమ్మాచారి, పెరుగు రఘు, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఎస్టి రిజర్వేషన్లను పెంచిన ఘనత కేసిఆర్ కు దక్కుతుంది



**గుండాల, నేటిధాత్రి:** రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్లను పెంచిన ఘనత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు దక్కుతుందని బీఆర్ఎస్ గుండాల మండలం అధ్యక్షులుతేల్లం భాస్కర్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, మండల నాయకులు గడ్డం వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్టీ రిజర్వేషన్ను 6 శాతం నుండి 10 శాతానికి పెంచిన ఘనత కేసిఆర్ కే దక్కుతుంది అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఎస్టీలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని అన్నారు ఎస్టీలకు ఎన్నికల ముందు 12 లక్షల ఎస్టీ బంద్ ఇస్తామన్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు రాష్ట్రంలో ఉన్న ఎస్టీలకు ఏం న్యాయం చేశారు తెలపాలని వారు పేర్కొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తూ ఎస్టి సమాజానికి అన్యాయాన్ని చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎస్టీలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మొత్తం రవి, యువజన విభాగ అధ్యక్షులు సయ్యద్ అజ్జు, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, లింగగూడెం ఉపసర్పంచ్ కుంజ శోభన్ బాబు, పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ, కుంజ సుధాకర్, జాడి శ్రీను, బొమ్మెర్ల పద్మారావు, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, మోకాళ్ళ నరేష్, బొమ్మెర్ల సతీష్, బొబ్బిలి తిరుపతి, పూనేం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ఎన్నికైన సింగిల్ విండో చైర్మన్ మస్తాన్ బాబు, పాలకవర్గ సభ్యులకు అభినందనలు



**చౌటుప్పల్, నేటిధాత్రి:** మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులతో నూతనంగా సింగిల్ విండో చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన ఈడుదుల మస్తాన్ బాబు ని, డైరెక్టర్లను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ, రైతు బాంధవుడు, జననేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో రైతులకు, ప్రజలకు నిస్వార్థ సేవలు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. సింగిల్ విండో ద్వారా రైతులకు అవసరమైన సేవలు, సహకారం అందిస్తూ వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసి భారతదేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి పుట్టిన నాటి నుంచి మరణించేవరకు రాజ్యాంగం లో పొందుపరిచిన స్వేచ్ఛ హక్కుల ద్వారా రిజర్వేషన్లు విద్యా ఆరోగ్యం ఉద్యోగం రాజకీయ పదవులు వారు పెట్టిన బిక్ష సమాజం నడుస్తున్నదని అమర ప్రసాద్ లాంటి కొందరు నాయకులు కొన్ని పార్టీలు దుర్మార్గులు దేశద్రోహులు వారి పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు ఇలాంటి ప్రచారాలు ఆపకపోతే ఎస్సీ ఎస్టీ బీసీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో వారికి బుద్ధి చెప్పడం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు తిక్క సంపత్ దూడపాక దుర్గయ్య మైనార్టీ మండల నాయకులు ఎండి సైదులు పాషా మాజీ ఉపాధ్యక్షులు కుక్కముడి బాబు దూడపాక శ్రీనివాస్ చిలువేరు దయాకర్ రజక సంఘం నాయకులు నేరెళ్ల శంకర్ కొంపెల్లి సాంబయ్య అక్కపాక సుమన్ దుప్పటి శంకర్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు

